'దరఖాస్తులను పరిశీలించాలి'

వరంగల్, నవంబర్ 7: వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిశీలించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆమె ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సమీక్షించారు. బల్దియాకు ఆదాయం తీసుకువచ్చే ఆర్ఎస్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఆదనపు కమిషనర్ జోనా, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఏపీపీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర బృందం పర్యటన

సంగెం, నవంబర్ 7: మండలంలో కేంద్ర బృందం గురువారం పర్యటించింది. ఇంటర్నల్ ఆడిట్ బృందం జలశక్తి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం వారు స్వచ్ఛ భారత్ కార్యక్రమం అమలుపై లోహిత, రాంచంద్రాపురంలో పర్యటించి పదేళ్లలో నిర్మించుకున్న మరుగుదొడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు అశోక్‌కుమార్, కిషన్‌సింగ్, సురభ్ సింగ్, ఎస్బీఎం కో ఆర్డినేటర్ మలినేని శ్రీనివాసరావు, ఎంపీడీవో రవీందర్, సీటీఏఎస్ సురేశ్, సుధాకర్, ఈసీ, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎంజీఎంహెచ్‌లో మృతదేహం

మట్టెవాడ, నవంబర్ 7: మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గురువారం గుర్తించారు. ఎంజీఎం ఆస్పత్రి మొదటి గేటు ఎదుట మృతదేహం ఉన్నట్లు మట్టెవాడ పోలీసులకు సమాచారం అందడంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు సుమారు 50 ఏళ్ల వయసు కలిగి నల్లని జుట్టు, గడ్డం ఆరెంజ్ రంగు, వైట్ కలర్ షర్ట్, నల్ల కలర్ పాయింట్ ధరించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch I issue the following notice to general public. My client intends to grant to loan to title Ambala Prabhas, S/o. Raju, Age: 22 years, Occ: Agriculture, R/o. H.No. 1-133/1, Elkathurthy village and mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice other wise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the residential house with open place property bearing GP H.No. 1-18/30, to an extent of 308.00 Square yards equivalent to an extent of 257.52 Square meters, RCC plinth area 984.58 Square feets, within the boundaries

East: Open place of land owner
West: GP Road
North: House of Ambala Boyaz
South: House of Gangarapu Sampath
Is situated at Elkathurthy village and mandal of Hanamakonda dist
Date: 07-11-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch I issue the following notice to general public. My client intends to grant to loan to title Ullengadapu Sandya, W/o: Venkatesh, Age: 32 years, Occ: House hold, R/o. H.No. 1-70A1, Devunoor village Dharmasagar mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice other wise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the place and parcel of house number 1-70A1, Assessment No. 726, admeasuring 127.27 Square yards, RCC plinth area 382.53 Square feets, within the boundaries

North: 10'-00" feets wide Road
South: Open place of Ponnala Sarojana
East: Open place of Narlagiri Laxmi
West: 16'-00" feet wide Road
Is situated at Devunoor village Dharmasagar mandal of Hanamakonda dist
Date: 07-11-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

నేడు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ మేళా

నర్సంపేట, నవంబర్ 7: డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ మేళాను శుక్రవారం నిర్వహించనున్నట్లు నర్సంపేట డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ తెలిపారు. ప్రభుత్వ పెన్షన్‌దారులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల కోసం పెన్షన్ ఆఫీసులు, బ్యాంకులకు వెళ్లకుండా తమ ఇంటి వద్దే పోస్టుమ్యాన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ పొందొచ్చన్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా కేవలం రూ. 70 రీచార్జ్‌తో ఆధార్ అనుసంధానం, బయోమెట్రిక్ ద్వారా పూర్తి కాగిత రహిత లైఫ్ సర్టిఫికెట్ పోస్టుమ్యాన్ ద్వారా ఇంటి వద్ద తీసుకోవచ్చని సూచించారు. నేడు నర్సంపేటలోని పోస్టాఫీసులో ప్రత్యేక మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఫొటో చెక్ లిస్టులు సరిచూసుకోవాలి

గిర్మాజీపేట, నవంబర్ 7: జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్, ఒకేషనల్ గ్రూపుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఫొటో చెక్ లిస్టులను సరిచూసుకోవాలని డీఈఐవో డాక్టర్ శ్రీధర్‌సుమన్ తెలిపారు. విద్యార్థులు వార్షిక ఫీజు చెల్లించే ముందు విద్యార్థుల ఫొటో, సంతకంతోపాటు విద్యార్థి పేరు, తండ్రి పేరు, గ్రూపు, సెకండ్ లాంగ్వేజ్, ఆప్షనల్ సబ్జెక్టులు తదితర వివరాలను సరిచూసుకొని కళాశాల యాజమాన్యాలు లాగిన్‌లో ధ్రువీంకరించాలన్నారు. వార్షిక ఫీజును ఈ నెల 25 వరకు చెల్లించేలా ప్రిన్సిపాళ్లు చొరవ చూపాలని డీఈఐవో కోరారు.

బైక్‌లు దొంగిలిస్తున్న ఒకరి అరెస్ట్

గిర్మాజీపేట, నవంబర్ 7: బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒకరిని అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. ప్లంబర్ వర్క్ చేసే మండిబజార్‌కు చెందిన ఎండీ అలీ జల్సాలకు అలవాటుపడి బైక్‌లు దొంగిస్తున్నాడు. పోలీసులు అతడిపై నిఘా పెట్టి గురువారం ఇంటి వద్ద అలీని అదుపులోకి తీసుకొని విచారించారు. నేరం ఒప్పుకోవడంతో స్కూటీ, హోండా ఫ్యాషన్‌ను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు.

ఈఎంటీ పోస్టులకు ఇంటర్వ్యూలు పూర్తి

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 7: జీవీకే ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఈఎంఆర్ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 ఎమర్జెన్సీ సేవల విభాగంలో విధుల నిర్వహణకు గురువారం అనంతలక్ష్మి ఆయుర్వేద హాస్పిటల్‌లో జిల్లా మేనేజర్ పిట్టల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొదటి విడుతలో 35 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీవీకే ఈఎంఆర్ఐ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ

కరీమాబాద్, నవంబర్ 7: డిసెంబర్ 4న జరగనున్న నాన్ పరీక్షలపై జిల్లాలోని బీఎడ్, డీఎడ్ విద్యార్థులకు గురువారం శంభునిపేటలో శిక్షణ ఇచ్చారు. పరీక్ష నిర్వహణలో ఛాత్రోపాధ్యాయులు కచ్చితత్వంతో ఎవరి ప్రోద్భలానికి లోను కాకుండా తమకు కేటాయించిన పాఠశాలలో పని చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్‌తేజ అన్నారు.

దాడి చేసిన ఒకరి అరెస్టు

నర్సంపేట, నవంబర్ 7: పట్టణంలోని స్నేహనగర్‌లో దాడికి పాల్పడిన ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. స్నేహనగర్‌కు చెందిన ఎస్‌కే సన కథనం ప్రకారం.. తన భర్త ఫారుక్‌పై ఎస్‌కే శెట్టి రాళ్లతో దాడి చేశాడు. దీంతో ఫారుక్ తలకు గాయాలయ్యాయి. ఆపేందుకు వెళ్లిన వారిపై రాళ్లు రువ్వారు. ఎస్‌కే సన ఫిర్యాదు మేరకు శెట్టిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

గడుంబా స్థావరాలపై దాడులు

రాయపర్తి, నవంబర్ 7: మండలంలోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. జయరాంతండా, సుభాస్‌తండా, జెతురాంతండాలో దాడులు నిర్వహించినట్లు వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురిపై కేసులు నమోదు చేసి 10 లీటర్ల సారా, 850 లీటర్ల బెల్లం పానకం, డ్రమ్ములు, సామగ్రిని ధ్వంసం చేసినట్లు ఆమె తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఖిలావరంగల్, నవంబర్ 7: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు మిల్స్‌కాలనీ పోలీసులు తెలిపారు. శివనగర్‌కు చెందిన వెనగంటి శ్రీనివాస్(40) ఈ నెల 6న పురుగుల మందు తాగడంతో ఎంజీఎం దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

- ప్రజలు అధికారులకు సహకరించాలి
- సర్వే వివరాలు గోప్యంగా ఉంటాయి
- ఎలాంటి అపోహలకు తావివ్వొద్దు
- జడ్పీ సీఈవో రాంరెడ్డి

నల్లబెల్లిలో హౌస్ స్టిక్కరింగ్‌ను పరిశీలిస్తున్న రాంరెడ్డి

నల్లబెల్లి/ఖానాపురం/దుగ్గొండి/నర్సంపేటరూరల్, నవంబర్ 7: సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జడ్పీ సీఈవో రాంరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి, రుద్రగూడెం, ఖానాపురం మండలకేంద్రంతోపాటు దుగ్గొండి మండలంలోని వెంకటాపురం, దుగ్గొండి, నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో హౌస్ స్టిక్కరింగ్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. కుటుంబాలకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని సూచించారు. ప్రజల డేటాను అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వొద్దన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పక్కాగా కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని ఎన్యుమరేటర్లను ఆదేశించారు. నల్లబెల్లిలో ఎంపీడీవో నర్సింహమూర్తి, ఎన్యుమరేటర్లు, ఖానాపురంలో మండల స్పెషలాఫీసర్ సౌజన్య తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో భారతి, కార్యదర్శి సుప్రజ, దుగ్గొండిలో ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఎంఈవో శ్రీధర్, ఎస్‌వో పవణ్‌కుమార్, నర్సంపేట మండలంలో సీపీవో గోవిందరాజన్, ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, కార్యదర్శులు అశోక్, శ్రీధర్ పాల్గొన్నారు.

స్టిక్కరింగ్‌ను పరిశీలించిన అధికారులు

సంగెం/పర్వతగిరి/కరీమాబాద్/గీసుగొండ/చెన్నారావుపేట: సంగెం మండలవ్యాప్తంగా జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్టిక్కరింగ్‌ను జిల్లా అధికారులు పరిశీలించారు. సంగెం మండలం కాపులకనపర్తి, గవిచర్ల, రాంచంద్రాపురం, షాపురం, తీగరాజుపల్లి, సోమ్లతండాను డీపీవో కల్పన, డీఎల్పీవో వేదవతి సందర్శించి ఎన్యుమరేటర్లకు సూచనలు చేశారు. సర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో కొమురయ్య, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. పర్వతగిరి మండలంలోని అనంతారం, గోపనపల్లి, కొంకపాకలో స్టిక్కరింగ్‌ను మండల ప్రత్యేకాధికారి, డీపీవో నీరజ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్, ఎంపీవో పాక శ్రీనివాస్, కార్యదర్శులు దివ్య, పాషా, సదానందం పాల్గొన్నారు. కరీమాబాద్ 32వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లం పద్మ సర్వేను పరిశీలించారు. సర్వేకు సహకరించాలని కోరారు. గీసుగొండ మండలంలో ఇంటింటా స్టిక్కరింగ్‌ను ఎంపీవో ప్రభాకర్ పరిశీలించి ఎన్యుమరేటర్లకు సూచనలు చేశారు. చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడలో కుటుంబ సర్వేను మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ పరిశీలించారు. అధికారులకు ధ్రువీకరణ పత్రాలు అందించి పూర్తి వివరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి చేరాలు, రాజు, సునీల్ పాల్గొన్నారు.

సంగెం: కాపులకనపర్తిలో వివరాలు తెలుసుకుంటున్న డీపీవో కల్పన

అప్పటి పనులకే శంకుస్థాపనలు : బీఆర్ఎస్

2023 అక్టోబర్‌లో వేసిన శిలాఫలకం

వర్ధన్నపేట, నవంబర్ 7: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులకే తిరిగి కాంగ్రెస్ సర్కార్ శంకుస్థాపనలు చేస్తున్నదని పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి విమర్శించారు. మండలకేంద్రంలో గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మండలంలోని చెన్నారం నుంచి పంథిని వరకు, అలాగే చెన్నారం నుంచి సంగెం మండలం ఆశాపల్లి వరకు రోడ్లను మంజూరు చేసిందన్నారు. ఈ పనులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ 2023 అక్టోబర్ 1న శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. పనులు చేపట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొగులేటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం ప్రచారం, ఆర్భాటం కోసమే కాంగ్రెస్ సర్కార్ పని చేస్తున్నదని ఎద్దేవా చేశారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు భవాని

భవాని, కీర్తనను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, హెచ్ఎం

అంజలి

కరీమాబాద్/నర్సంపేటరూరల్/చెన్నారావుపేట, నవంబర్ 7: రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన భవాని 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17 ఖోఖో పోటీలకు ఎంపికైనటు హెచ్ఎం రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు విద్యార్థినిని గురువారం పాఠశాలలో అభినందించారు. ఈ నెల 8 నుంచి ఖమ్మంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో భవాని పాల్గొంటుందన్నారు. కార్యక్రమంలో పీడీ గోగు నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, నర్సంపేట మండలంలోని లక్నేపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన కత్తి అంజలి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం మాధురి, ఎస్జీఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సోనబోయిన సారంగపాణి తెలిపారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో బాలికను అభినందించారు. ఉపాధ్యాయులు శంకరభక్తుల సత్యం, సత్యనారాయణ, చారి, శ్రీదేవి, ఐలయ్య, భవాని, రాజేందర్ పాల్గొన్నారు. అంతేకాకుండా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్న రెడ్డబోయిన కీర్తన ఖోఖోలో అండర్-17 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం జయ, పీఈటీ స్వప్న తెలిపారు.

వర్గీకరణ జరిగే వరకూ నియామకాలు ఆపాలి

ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు మందకుమార్ మాదిగ

మాట్లాడుతున్న ఎమ్మెస్పీ నేత మందకుమార్

నర్సంపేట, నవంబర్ 7: ఎస్సీ వర్గీకరణ జరిగే వరకూ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను వెంటనే నిలిపివేయాలని ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు మందకుమార్ మాదిగ డిమాండ్ చేశారు. నర్సంపేటలోని ఐఎంఏ హాల్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి వారి ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరీ ఉద్యోగాలన్నీ మాలలకే దోచి పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈ నెల రెండో వారంలో నిరాహార దీక్ష చేస్తామని, 16న మందకృష్ణ మాదిగ ధర్మయుద్ధ రథయాత్ర ప్రారంభించనున్నట్లు వివరించారు. డిసెంబర్ 21న హైదరాబాద్‌లో ప్రదర్శన ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు కల్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ, చింతం సిద్దూ, అంటె రవి మాదిగ, బోయనారాయణజంబో, మునిగె యాకోబ్, గుంపుల మాలతీలత, నిరంజన్, బాబు, చేరాలు, వీరేశం, శారద, యశోద, సమ్మక్క, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

'దళితులు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం'

అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

కాశీబుగ్గ, నవంబర్ 7: దళితులు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీ సుధాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన మాలల మహాపాదయాత్ర గురువారం కాశీబుగ్గ చౌరస్తాకు చేరింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు 38 రోజులపాటు 16 జిల్లాలు, 35 నియోజకవర్గాల మీదుగా ఈ పాదయాత్ర సాగుతుందన్నారు. అశాస్త్రీయమైన వర్గీకరణను నిలిపివేసి, మాలలపై జరుగుతున్న కుట్రలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం రామ్‌కుమార్, కొమ్ము శ్రీకాంత్, ఉసిల్ల ఉదయ్, పెరుమాండ్ల రవి, శంకర్, పాపారావు, సంజీవ, రఘు, అంకూస్, రవికుమార్, బండి రజినీకుమార్, ముడుసు నరసింహ, దాసరి రాజేశ్ పాల్గొన్నారు.

సీకేఎం హాస్పిటల్‌ను సందర్శించిన డీఐఈవో

రికార్డులను పరిశీలిస్తున్న శ్రీధర్‌సుమన్

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 7: వరంగల్ సీకేఎం హాస్పిటల్‌ను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వృత్తి విద్యా కోర్సుల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల శిక్షణ కేంద్రాలను పరిశీలించారు. నర్సింగ్ విద్యార్థుల హాజరు శాతం, వసతులను ఆయన పరిశీలించి అధ్యాపకులు, విద్యార్థులకు సూచనలు చేశారు.

యువకుడికి తీవ్ర గాయాలు

వర్ధన్నపేట, నవంబర్ 7: మండలకేంద్రం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఇల్లందకు చెందిన పోషబోయిన సంపత్(32) గురువారం ఉదయం బైక్‌పై కొత్తపల్లికి వెళ్లి తిరిగి ఇల్లందకు వస్తున్నాడు. వర్ధన్నపేట పట్టణ సమీపంలోని సంగెపువాగు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో సంపత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

బాధితులకు మొబైళ్ల అప్పగింత

నెక్కొండ, నవంబర్ 7: మొబైళ్లు పోగొట్టుకున్న ఇద్దరికి ఎస్సై మహేందర్ సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించి పట్టుకొని గురువారం అప్పగించారు. మండలంలోని బూక్యా చిన్ని, గోపగాని శ్యామ్‌సుందర్ ఇటీవల మొబైళ్లను పోగొట్టుకున్నారు. అనంతరం వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించి వెతికి పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.

వసతి గృహంలో వైద్య శిబిరం

వర్ధన్నపేట, నవంబర్ 7: మండలకేంద్రంలోని ఎస్టీ బాలికల వసతి గృహంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాయపర్తి పీహెచ్‌సీ డాక్టర్ సృజన్‌బాబు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ నేహ, డాక్టర్ హారిక వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.

'పెద్దమ్మతల్లి ఆలయం నిర్మించాలి'

వరంగల్, నవంబర్ 7 : ములుగు రోడ్డు జంక్షన్ సమీపంలోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో తవ్వకాల్లో బయటపడ్డ పెద్దమ్మతల్లి విగ్రహం ప్రాంతంలో దేవాలయం నిర్మించాలని ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు మార్క సునీల్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారు బయట పడ్డ 712, 713 సర్వే నంబర్లలోని భూమి ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌కు చెందినదని, దీనిని కొంత మంది కబ్జా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.



రవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, నవంబర్ 7: హైదరాబాద్‌లో మృతి చెందిన కొండూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ సర్పంచ్ కర్ర సరిత-రవీందర్‌రెడ్డి చిన్న కుమారుడు కర్ర కరుణాకర్‌రెడ్డి(23) అంత్యక్రియలు గురువారం స్వగ్రామంలో జరిగాయి. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి అంతిమ యాత్రలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. అనంతరం రవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ముగిసిన పాఠశాల స్థాయి పోటీలు

నెక్కొండ, నవంబర్ 7: జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబురాలు-2024లో భాగంగా పాఠశాల స్థాయి పోటీలు ముగిసినట్లు వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, మండల కన్వీనర్ పాక శ్రీనివాస్ తెలిపారు. గురువారం ప్రభుత్వ, ప్రైవేటు, ఆశ్రమ పాఠశాలల్లో స్కూల్ లెవల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. ఒక్కో పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఈ నెల 21న మండల స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. అప్పల్‌రావుపేట జడ్పీహెచ్ఎస్‌లో ఇన్‌చార్జి హెచ్ఎం రవీంద్రనాథ్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత, యాకయ్య, భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్, రమేశ్ పాల్గొన్నారు.

సాఫీగా భద్రకాళీ చెరువు ఖాళీ!

వరంగల్, నవంబర్ 7: భద్రకాళీ చెరువు పూడికతీత పనుల నేపథ్యంలో సాఫీగా చెరువులోని నీరు తొలగించేలా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. భద్రకాళీ చెరువు పూడికతీత పనుల ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం ఆమె కాపువాడ వద్ద ఉన్న చెరువు మత్తడి ప్రాంతం, ఎస్‌టీపీ కోసం రెడ్డిపురం జంక్షన్, నాగారం చెరువును గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

సమస్యలు తెలుసుకునేందుకు బాక్స్‌లు

నర్సంపేట, నవంబర్ 7: కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు బాక్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.సంపత్‌కుమార్ అన్నారు. నర్సంపేటలోని జూనియర్ కళాశాలలో గురువారం నాలుగు బాక్స్‌లను ఏర్పాటు చేశారు. విద్యార్థినీ విద్యార్థినులు, బోధన, బోధనేతర సిబ్బందికి వేర్వేరుగా ఈ బాక్స్‌లు ఏర్పాటు చేశామని, ఇందులో తమ సమస్యలను పేపర్‌పై రాసి వేయాలని కోరారు.

పెట్రోల్ బంక్‌లో కల్తీ పెట్రోల్!

పెట్రోల్‌లో ఉన్న నీరు

కాశీబుగ్గ, నవంబర్ 7: పద్మనగర్ చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలోని ఓ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్‌తోపాటు నీరు వచ్చిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కాశీబుగ్గ సొసైటీ కాలనీకి చెందిన కిషన్ తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ పోయించుకున్నాడు. కొంతదూరం వెళ్లిన తర్వాత బైక్ ఆగిపోయింది. వెంటనే పెట్రోల్ పంపునకు వచ్చి అడగగా, వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. మరుసటి రోజు రావాలని సూచించారు. అతడు పెట్రోల్‌లో నీరు కలిసినట్లు గుర్తించి గురువారం వెళ్లి బంక్ నిర్వాహకులను నిలదీయగా, తమకు ఎలాంటి సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు బాధితుడు కిషన్ వాపోయాడు.

ఆరు గ్యారెంటీల పేరుతో మోసం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి
- పార్టీలో చేరికలు

బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సారంగపాణి

నల్లబెల్లి, నవంబర్ 7: ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డాక్టర్ బానోత్ సారంగపాణి అన్నారు. బుచ్చిరెడ్డిపల్లికి చెందిన బీజేప